www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

శుక్రవారం 14 -08- 2026
సంపుటి : 2 సంచిక : 108
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు...

**ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 13:**అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది.మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ జే వినోద్ చంద్రన్తో కూడిన

2వ పేజీలో...



## చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ 13:** హిందూ ముస్లింల మధ్య నాకు వ్యత్యాసం లేదు. హిందూ – ముస్లింలు ఇద్దరూ నాకు రెండు కళ్లలాంటి వారు" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన అభ్యర్థులు తెలంగాణ రైజింగ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీల ప్రతిభా సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రూప్ 1, 2, 3, 4 తదితర కేటగిరీల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎంపికైన, అలాగే నీట్, ఐఐటీ, ఎన్ఐటీ లాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 782 మంది మైనారిటీ అభ్యర్థులకు ఈ సందర్భంగా

2వ పేజీలో...



**మేడిగడ్డ బ్యారేజీ కేసుమాజీ సీఎం**

## కేసీఆర్ కు మళ్లీనోటీసులు

హైదరాబాద్ 13: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు సంబంధించిన కేసులో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. గతంలో పంపిన నోటీసులు ఆయనకు అందలేదని తేలడంతో మళ్లీ నోటీసులు జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. నోటీసులు పక్కాగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయవాదిని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో అక్రమాలు, నాణ్యతా లోపాలపై దాఖలైన ప్రైవేట్ పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది.



## బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు

**: మంత్రి పొన్నం ప్రభాకర్**

2వ పేజీలో...

**హైదరాబాద్ 13:** బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 1.19 లక్షల మహిళలకు ప్రయోజనం:రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు.ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.పేద, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత:కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు,

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



భారత ప్రధాని నరేంద్ర మోదీరి పిలువు మేరకు వేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "తిరంగా ర్యాలీ"లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు.జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో పాల్గొన్న ఈటల రాజేందర్ , ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ విభిన్న జాతులు, సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ కలిసి జీవించే దేశం భారతదేశమని అన్నారు.×



2వ పేజీలో...

**వేలం వెర్రిగా భూముల**

## అమ్మకం...

**'ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం రాయదుర్గంభూ వేలాన్నివెంటనే ఆపాలి సిఎం రేవంతు హరీష్ రావు లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్13:**రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు.



2వ పేజీలో...

**అభివృద్ధి కోసమే**

## కాంగ్రెస్కు మద్దతు...

**ప్రభుత్వ మద్దతు లేకుంటే పనులు జరగవు**
**మాజీ స్పీకర్ పోచారం మరోమారు హాట్ కామెంట్స్**

**కామారెడ్డి,ఆగస్ట్13:**అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ కి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే పోయారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని..

## దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర...

**త్వరలో కోల్ ఎక్ఛేంజ్ ఏర్పాటు**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయబోదని కిషన్రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలి ఓ పారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్రెడ్డి తెలిపారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో**

## ఆగిన కళ్యాణలక్ష్మి



**పేదింటి పిల్లలకు శాపంగా మారిన కాంగ్రెస్ తీరు**
**'ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**హైదరాబాద్ 13:** రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, సంక్షేమ పథకాల పట్ల అనుసరిస్తున్న దగాకోరు విధానాల వల్లే పేదింటి ఆడపిల్లలకు

2వ పేజీలో...



## పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్13:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం ద్వారా బీసీ మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ, వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బీసీల అభివృద్ధికి సంబంధించిన



## అత్మానందం.. సుందరవనం వైకుంఠ ధామం

**: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

2వ పేజీలో...

**జననినాదం,సిద్దిపేట13:** హరీష్ రావు మాట్లాడుతూ శోకాన్ని మరిపించేల సుందరీ కరణ గ శ్రీరామ కుంట స్మశాన వాటికబయో గ్యాస్ ద్వారా దహన సంస్కారాలు ప్రారంబానికి సిద్ధం చేయాలి.లైటింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలిపెండింగ్ పనులు వెంటనే చేపట్టాలని పలు సూచనలు.శ్రీరామ కుంట వైకుంఠ దామ పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట పట్టణం లో మోడల్ గా తీర్చిదిద్దిన శ్రీరామ కుంట స్మశాన వాటిక మరింత సుందరీ కరణ చేపడుతున్న నేపథ్యంలో పనులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు. జరిగిన పనుల పై సంతృప్తి వ్యక్తం చేస్తూ పెండింగ్ పనులు పై పలు సూచనలు చేసారు ఆత్మ ఆనంద పడేలా, శోకాన్ని మరిపించే విధంగా సుందరీకరణ, నందన

# పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

మొదటిపేజీ తరువాయి...

తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి. ఈనెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు హెచ్ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్గా నిలుస్తోందని, మహాత్మా జ్యోతిబాపూలేను స్మరించుకుంటూ ప్రగతి భవన్ను "మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్" గా, సచివాలయాన్ని "డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం""గా పేరు మార్చినట్లు తెలిపారు. అలాగే ఈనెల 18వ తేదీన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్బండ్పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

మొదటిపేజీ తరువాయి...

మనందరం భారతమాత ముద్దుబిడ్డలమని పేర్కొన్నారు. జనగణమన, వందేమాతరం వంటి జాతీయ భావనలు అసేతు హిమాచలం భారతీయులను ఐక్యంగా ఉంచుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ప్రపంచ పటంపై భారతదేశ ఔన్నత్యం సమున్నతంగా నిలుస్తోందన్నారు. దేశ అభివృద్ధి కోసం మోదీ గారికి ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి, ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు మరియు ఇంచార్జి మల్లారెడ్డి, వడేపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, జిల్లా జనరల్ సెక్రెటరీ విగ్నేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషగిరి రావు, కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ కాంత రావు, కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల జయశేఖర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, సీనియర్ నాయకులు వేముల రమేష్, బీజేవైఎం నాయకులు శ్రీనాథ్, సాయి కిరణ్ రెడ్డి, ఆర్తిక్ యాదవ్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు

మొదటిపేజీ తరువాయి...

అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో 1.19 లక్షల మందికి అవకాశం:కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి చెప్పారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బీసీ మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు...

మొదటిపేజీ తరువాయి...

ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక టేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈ శాంఎ) వ్యవహరిస్తున్న కీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటీషనర్‌తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఎఐ పరిగణనలోకి తీసుకుందన్నారు, హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఎఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుతున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందనిధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

మొదటిపేజీ తరువాయి...

ఆసరాగా నిలిచే'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' పథకాలపై హైకోర్టు స్టే విధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను రుజువు చేసిందని మండిపడ్డారు. పేద వర్గాలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే దుర్బుద్ధితో, నిధులను ఎగ్గొట్టే కుట్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కోర్టు వ్యవహారాల్లో అలసత్వం వహించిందని విమర్శించారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేస్తామనిగతంలో అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేసినప్పటికీ, న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి ప్రత్యక్ష నిదర్శనమని ధ్వజమెత్తారు. గత ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని రంగుల హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత తులం బంగారం ఇవ్వకపోగా పథకాన్ని కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాదరణ పొందిన పథకాలను పూర్తిగా రూపుమాపే కుట్రలో భాగంగానే ప్రభుత్వం అలాంటి నాటకాలకుతెరలేపుతోందని దుయ్యబట్టారు. 2014 నుంచి బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు రూ. 13 వేల కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మంది అడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచామని పేర్కొన్నారు. ? ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తును వీడి, వచ్చే విచారణ గడువైన సెప్టెంబరు 9 లోగా ఉన్నత న్యాయస్థానంలో బలమైన కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టసభల ద్వారా ప్రత్యేక చట్టబద్ధత కల్పించి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్దిదారులకు వెం వెంటనే నిధులు విడుదలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలోనూ, చట్టసభల్లోనూ పోరాడుతుందని హెచ్చరించారు

# వేలం వెర్రిగా భూముల అమ్మకం...

మొదటిపేజీ తరువాయి...

భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతు న్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే సం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని మాజీ మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవుపలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదని.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని... లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

# చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యమంత్రి గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , మహమ్మద్ అజారుద్దీన్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , ఎఉఓఖీఇమా ప్రెసిడెంట్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషిరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. "చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుకోవాలి. ఆ తర్వాత నుంచి విద్యార్థులు స్కిల్స్ పై దృష్టి సారించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్కిల్స్ ఉంటే ఉద్యోగావకాశాలకు కొదవలేదు. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయి. స్కిల్స్‌లో యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతోనే ఐటీఐలను ఏటీసీలుగా మార్పు చేశాం. పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చాం. నైపుణ్యం ఉంటే భవిష్యత్తు మారుతుంది. ఎంతో కష్టపడుతున్న చిన్న చిన్న కుటుంబాల నుంచి ఎంతగానే కృషి చేసి ఈ ఉద్యోగాలు సాధించుకున్న మీ అందరికీ అభినందనలు. మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను తొలగించాలన్న ప్రయత్నాలు జరిగాయి. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదు. సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వల్ల మైనారిటీలకే ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ -1 తో పాటు ఉద్యోగ నియామకాలేవీ జరగలేదు. గ్రూప్ - 1 కు సంబంధించి ఒకసారి ప్రయత్నం జరిగినప్పటికీ పల్లీ బఠానీల్లా పరీక్షా పత్రాలను మార్కెట్ లో విక్రయించారు. గ్రూప్ -1, 2 లాంటి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయాలంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అర్హత కలిగిన వారు సభ్యులుగా ఉండాలి. అనామకులను సర్వీసు కమిషన్‌లో నియమించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌తో పాటు నిపుణులతో సమాలోచనలు జరిపి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశాం. రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను అడ్డుకోవాలని అనేక అడ్డంకులు సృష్టించారు. మీరంతా మా కుటుంబ సభ్యులుగా భావించి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఉద్దండులైన న్యాయవాదులను నియమించి పోరాటం చేసి నియామకాలను పూర్తి చేశాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## విబ్ జి రామ్ జి పథకం కింద ఎకో పాండ్ మరియు

# వెదురు సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

- **ప్రభుత్వం నిర్ధారించిన 9 వరి రకాలను వేసిన రైతులు రిజిస్ట్రీ చేసుకునేలా రైతు వేదికల ద్వారా తెలియజేయాలి**
- **పంటల ప్రస్తుత స్థితిగతులతో మంత్రి ఆరా**
- **డిపార్ట్ మెంట్ల వారిగా ఆస్థులు మరియు భూముల వివరాలు ప్రభుత్వానికి అందించాలి**
- **నకిలీ డిపిపి తయారుచేసిన వారిపై కఠిన చర్యలు.. 8 మందిపై కేసులు, 6 గురు అరెస్ట్**
- **మార్కెట్లలో ఆర్ డి వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి మార్కెటింగ్ డైరెక్టర్ కు ఆదేశం**



**హైదరాబాద్ 13:** సచివాలయంలో తన శాఖ పరిధిలోని వివిధ శాఖలు, సంస్థల ఉన్నతాధికారులతో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. పథకాల అమలును మరింత వేగవంతం చేయాలని, రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విబ్ జి రామ్ జి కింద ఎకో పాండ్లు మరియు వెదురు సాగు చేపట్టేలా పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సెక్రటరీని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ధారించిన 9 వరి రకాలను సాగు చేసిన రైతులు, ఎఈఓ ల దగ్గర రిజస్ట్రీ చేసుకునే విధంగా రైతువేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుత పంట పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఇప్పటివరకు రైతులకు సబ్సిడీపై ఎన్ని వ్యవసాయ యంత్రాలు అందించారనే వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పంపిణీలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రైతులకు సేవలందించేందుకు అవసరమైన మేరకు ఉద్యోగులను భర్తీ చేసుకోవాలని, అవసరమైతే ఇతర శాఖల నుంచి సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది కొరతను కారణంగా చూపించే పరిస్థితి ఉండకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే ప్రతి పైసాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. మార్క్‌ఫెడ్‌కు మంజూరైన 65 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలను వరి అధికంగా పండించే జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని మంత్రి సూచించారు. ఉద్యోగుల హాజరుపై రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అన్ని శాఖల్లో అమలు చేసి, ప్రతి ఉద్యోగి హాజరును అందులో నమోదు చేయాలని ఆదేశించారు. విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఒకే తరహా విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే అవకాశాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్‌ను మంత్రి ఆదేశించారు. దీనివల్ల పరిపాలనా వ్యవస్థ మరింత సరళంగా మారడంతో పాటు పర్యవేక్షణ సమర్థవంతంగా ఉంటుందని అన్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలిరాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. నర్సరీల్లో మిగిలిపోయిన మొక్కలను వెంటనే విక్రయించి, వచ్చే నెలకు కొత్త మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ఎక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంటే ఆ జిల్లాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు మొక్కలు లేవనే సమాధానం రాకూడదని, రెండు మూడు రోజుల్లోనే వారికి మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నర్సరీలు లక్ష్యం కంటే రెండింతల మొక్కలను పెంచాలని, ఖర్చు ఎంతైనా నాణ్యమైన విత్తనాలను సమకూర్చి అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన మొక్కలను రైతులకు అందించాలని ఆదేశించారు. సంవత్సరానికి 2 లక్షల ఎకరాలు లక్ష్యం పెట్టుకొని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. అన్ని శాఖల వద్ద ఉన్న భూములు, ఆస్తుల వివరాలను తెప్పించుకుని, నర్సరీలకు భూమి అవసరమైతే ఇతర శాఖల ఖాళీ స్థలాలను లీజు ప్రాతిపదికన వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సెక్రటరీని ఆదేశించారు. డ్రిప్ కంపెనీలతో మాట్లాడి ఆయిల్‌పామ్ కంపెనీలే రైతులకు నేరుగా డ్రిప్ వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. ఆయిల్‌పామ్ మిల్లుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ట్రయల్ రన్స్ ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన గడువులు పూర్తయిన తర్వాత కూడా పనులు కొనసాగుతున్నాయని చెప్పడం సరికాదన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు కనీసం ఒక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతుల్లో మరింత ఉత్సాహం కలుగుతుందని అన్నారు. హైదరాబాద్‌లోని విజయ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మిడ్‌డే మీల్స్ కార్యక్రమాలకు అవసరమైన కూరగాయలను ఆయా ప్రాంతాల్లోని రైతుల నుంచే కొనుగోలు చేసేలా, అలాగే వంట నూనెగా విజయ ఆయిల్‌ను వినియోగించే అంశంపై హరేకృష్ణా చారిటీ ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. నకిలీ డీఏపీపై కఠిన చర్యలునకిలీ డీఏపీ తయారీకి సంబంధించి 8 మందిపై కేసులు నమోదు చేసి, 6 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని మంత్రి తుమ్మల ఆదేశించారు. నకిలీ డీఏపీ ఎంతమేరకు, ఎవరెవరికి విక్రయించారో పూర్తి వివరాలు సేకరించి, నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యక్తుల నుంచే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్కు మద్దతు...

మొదటిపేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా గురువారం కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందంటూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

# అత్మానందం.. సుందరవనం వైకుంఠ ధామం

మొదటిపేజీ తరువాయి...

వనంగా చేసుకుంటున్నామని చెప్పారు. వైకుంఠ దామం అంటే ఒక పార్క్ మాదిరిగా చేసుకున్నామని మరింత సుందరీకరణ గా తీరదిద్దేందుకు పనులు చేపడుతున్నట్లు చెప్పారు వైకుంఠ దామం క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. మరికొన్ని మొక్కలు నాటలని, సిసి రోడ్డు వేయాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ చెప్పారు రాత్రి సమయాల్లో లైటింగ్ లేక దహన సంస్కారలకు ఇబ్బంది అవుతుందని వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. టాయిలెట్స్ మరమ్మత్తులు చెప్పట్టాలని చెప్పారు బయో గ్యాస్ ద్వారా దహన సంస్కారాలు జరిగేవిధంగా పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రారంభించాలని చెప్పారు.

జననినాదం
శుక్రవారం 14ఆగష్టు 2026

# సైబర్ నేరాలపట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

**- డీసీపీ భాస్కర్**




జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్ట్ 13:సైబర్ నేరగాల్లనుండి తమను తాము రక్షించుకునే విధంగా జాగ్రత్తపడాలని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ విద్యార్థినులకు సూచించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన 'సురక్ష తిరంగా' కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ, జైపూర్ ఏసీపీ, రామగుండం పోలీస్ సైబర్ వారియర్స్ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ నేరలపట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాడీసీపీ భాస్కర్ మాట్లాడుతూ శత్రువులనుండి దేశాన్ని కాపాడే బాధ్యత ఆర్మీ వాళ్ళదైతే అంతర్గతంగా రక్షించే భాద్యత పోలీస్ వారిదని అన్నారు. వ్యక్తిగతంగా తమను తాము సైబర్ నేరస్థుల భారీ నుండి రక్షించుకునే భాద్యత మాత్రం ప్రజలదేనన్నారు. అంతర్జాతీయంగా సైబర్ నేరాలు తీవ్రంగా పెరుతున్నందున ప్రజలు సైబర్ నేరస్థుల భారిన పడి తమ విలువైన డబ్బును పోగుట్టుకోకుండా అప్రమత్తత చాలా అవసరమన్నారు. సైబర్ నేరగాళ్ళు ఎన్నో విధాలుగా ప్రజలను మోసం చేసి, భయభ్రాంతులకు గురిచేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అందువలన నేరాలు తీవ్రంగా పెరగడమే గాక దేశ ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు దీనికి పరిష్కార మార్గం స్వీయ రక్షణ మాత్రమేనని తెలిపారు. ప్రజలు అత్యాశకు వెళ్లి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి తమ విలువైన డబ్బు పోగొట్టుకోవడమే గాక, మనః శాంతి ని కోల్పోతున్నారని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ ను తమ అవసర నిమిత్తం మాత్రమే ఉపయోగించాలని, అనవసరమైన యాప్ లు, వీడియో గేమ్ లు, ఇంస్టాగ్రామ్ లాంటి వాటిని ఉపయోగించడం వల్ల సైబర్ నేరగాళ్ళు వాటి మాటున దాగి అమ్మాయిలను బెదిరించి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. మన మొబైల్ ఫోన్స్ ఆధార్ కార్డు తో అనుసంధానమై ఉంటుందని, బ్యాంకు ఖాతా కు సంబంధించి అన్నీ ట్రాన్సక్షన్స్ ఫోన్ తోనే లింక్ అయ్యి ఉన్నందున సైబర్ నేరగాళ్ళు మొబైల్ ఫోన్స్ పంపే సందేశాలు, కాల్స్, లింక్స్ ఆధారంగా నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూర్ పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ ఐ లు శ్యాంపటేల్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 13:** ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ కె.హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి, విధులకు హాజరైన వారి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన, సత్వర సేవలు అందించేందుకు ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

# సేంద్రియ సాగుతో భూసారం పెంపొందించాలి

**టీఆర్వీకే సైంటిస్ట్ (అగ్రో) డాక్టర్ ఎం. మధు**



**జననినాదం,సిర్పూర్(యు),.జైనూర్ ఆగష్టు 13:** రైతులు పంటల వైవిధ్యీకరణతో పాటు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించి భూసారాన్ని కాపాడుకోవాలని ఆసిఫాబాద్ టీఆర్వీకే సైంటిస్ట్ (అగ్రో) డాక్టర్ ఎం. మధు అన్నారు. గురువారం ప్రాజెక్ట్ హెల్దీ సాయిల్లో భాగంగా ఓ ఎఫ్ ఐ ఆర్థిక సహకారంతో, ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన వ్యవసాయ భూముల్లో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ పంటల వైవిధ్యీకరణతో నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు సాగులో ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం, వర్మీ కంపోస్ట్ తయారీ, వినియోగం ద్వారా మట్టిలో పోషక విలువలను పెంచుకోవచ్చని తెలిపారు. రైతులు సేంద్రియ పద్ధతులను క్రమంగా తమ పొలాల్లో అమలు చేయాలన్నారు. అనంతరం 50 మంది రైతులకు వర్మీ కంపోస్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ బి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్ట్13:** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే నోట్ బుక్స్,బ్యాగ్స్,షూస్ ను గురువారం రోజున ప్రిన్సిపల్ విజిత్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోట్ బుక్స్, బ్యాగ్స్, షూస్ ను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో డబ్బులు పెట్టి చదవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ కళాశాలలో కూడా నాణ్యమైన విద్యతో పాటు తగిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే చదువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బాపు రావు,సాయికుమార్,రవీందర్,నాగేశ్వరా రావు,మోహన్,శశికళ, దేవేందర్,స్వరూప,కరుణాకర్,కుమారస్వామి,శివరాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు డుమ్మా.. లీడర్లు ఫైర్..!

**మండల కేంద్రంలో హైడ్రామా.. ప్రత్యేక అధికారి జోక్యంతో సర్దుమణిగిన వైనం**




**జననినాదం,తిర్యాణి 13:** మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి పలువురు కీలక అధికారులు డుమ్మా కొట్టడం తీవ్ర దుమారానికి దారితీసింది. ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కారం కనుగొనాల్సిన అత్యవసర సమావేశానికి బాధ్యతాయుతమైన అధికారులే గైర్హాజరు కావడంపై పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్తో పాటు పలువురు సర్పంచ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, సర్వసభ్య సమావేశాన్ని చిన్నచూపు చూస్తున్న అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన తెలిపారు. బాధ్యతలేని అధికారుల తీరుపై మండిపడుతూ గైర్హాజరైన అధికారులు సమావేశానికి వచ్చే వరకు సభను కొనసాగించే ప్రసక్తే లేదని పట్టుబట్టారు. దీంతో సమావేశ మందిరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ వెంటనే అప్రమత్తమై సమావేశ ప్రాంతానికి చేరుకున్నారు. నిరసన తెలుపుతున్న పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్లతో ఆయన చర్చలు జరిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని, తక్షణమే వారు హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేస్తామని ప్రత్యేక అధికారి హామీ ఇచ్చారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని భరోసా ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు శాంతించారు. ప్రత్యేక అధికారి హామీ అనంతరం నిలిచిపోయిన సర్వసభ్య సమావేశం యథావిధిగా కొనసాగింది. ప్రజా సమస్యలపై చర్చించే ఇలాంటి ప్రతిష్టాత్మక సమావేశాలకు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన సమాధానాలు ఇవ్వాలని వారు స్పష్టం చేశారు.

# మంచిర్యాల కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం

**పార్టీ బలోపేతంపై కీలక నిర్ణయాలు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 13:** మంచిర్యాల: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాలలోని పద్మశాలి గార్డెన్స్లో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు పి. రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ఎస్ ఐ ఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, సోషల్ మీడియా విభాగం బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఎస్ ఐ ఆర్ ర్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని డిసిసి నాయకు విన్నింటి రఘునాథ్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు.సంఘటన్ సృజన్ అభియాన్లో భాగంగా డివిజన్, మండలం, బూత్, వార్డు, గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ప్రతి స్థాయిలో కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు.జిల్లాలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి 30 గుంటల భూమి కొనుగోలు చేసిన నేపథ్యంలో నిర్మాణ ప్రణాళిక, పనుల ప్రారంభం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేలా కార్యాలయ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించారు.జిల్లా నుంచి బూత్ స్థాయి వరకు సోషల్ మీడియా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టేందుకు మండలం, పట్టణం, వార్డు, బూత్ స్థాయిలో సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని రత్న రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మేయర్ ధరణి మధు, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ చిత్త సత్యనారాయణ, మంచిర్యాల కార్పొరేషన్ ప్రెసిడెంట్ తూముల నరేష్తో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ**



**జననినాదం,తిర్యాణి 13:** మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలంటే ప్రతి శాఖ తనవంతు బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలం కొనసాగుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. మండలంలోని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అధికారులు సమష్టిగా పనిచేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీట్ -2027 లాంగ్ టర్మ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జోనల్ ఆఫీసర్. ఏ. శారద**



జననినాదం,మంచిర్యాల,ప్రతినిధిఆగస్టు 13: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను నీట్ -2027 లాంగ్ టర్మ్ శిక్షణ నిర్వహించనున్నట్లు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, కాళేశ్వరం జోన్, జోనల్ ఆఫీసర్ ఏ.శారద తెలిపారు. ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యే ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా లాంగ్ టర్మ్ కోచింగ్ అందించేందుకు హైదరాబాద్లోని సోషల్ వెల్ఫేర్ కు చెందిన ఫౌండేషన్ సి ఓ ఈ లో బాలురకు, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సి ఓ ఈ లో బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు, బాలురు 100 మంది, బాలికలు, 100 మంది చొప్పున మొత్తం 200 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపిసి చదివి ఉత్తీర్ణులైన, నీట్-2026 ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు ఈ లాంగ్ టర్మ్ శిక్షణకు అర్హులని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు సంబంధిత వెబ్సైట్ను సందర్శించి, నోటిఫికేషన్లో పేర్కొన్న వివరాలను పరిశీలించి, దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పై వెబ్ సైట్ నందు గల దరఖాస్తును నింపి, అన్ని ధ్రువపత్రాలను జత పరిచి, తదుపరి అట్టి దరఖాస్తును సంబంధిత డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కు నిర్దేశిత గడువు లోగ సమర్పించవలెను. దరఖాస్తు చేయుటకు ఎటువంటి ఫీజు లేదని,దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 22-08-2026, కావున అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, జోనల్ ఆఫీసర్ కోరారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి .. కలెక్టర్ కె. హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 13:** ఈ నెల 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దానరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్రావుతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. వేదిక అలంకరణ, ప్రముఖులు, మీడియా, అధికారులు, ప్రజలు కూర్చునే గ్యాలరీల ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. షామియానాలు, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లతో పాటు స్టాళ్ల ఏర్పాటు కోసం స్థలాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థుల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలకు ఇబ్బందులు లేకుండా మైదానాన్ని చదును చేయాలని అధికారులను ఆదేశించారు.
వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.అంతకుముందు పోలీస్ పరేడ్ మైదానానికి చేరుకున్న కలెక్టర్ కె. హరితకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు నదీమ్, సురేష్, సిద్దిక్తో పాటు పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికై దశలవారీగా పోరాటం

**జననినాదం మంచిర్యాల ప్రతినిధిఆగస్ట్13:** ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం యూ.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు దశలవారీ పోరాటంలో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగాఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన జీతభత్యాలు, జీపీఎఫ్,మెడికల్ బిల్లులు మరియు ఇతర అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్ ఉన్న ఐదు కరువు భత్యాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలగకుండా,అత్యంత మెరుగైన ఫిట్‌మెంట్‌తో కూడిన నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని,పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు మరియు మౌలిక వసతుల కల్పనకు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ?ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారాన్ని పూర్తిగా తగ్గించి, కేవలం బోధనపై మాత్రమే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలి.ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను ఎలాంటి



జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని,పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీని వెంటనే చేపట్టాలని,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్‌ఆ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల మరియు విద్యారంగానికి చెందిన పై సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, లేనియెడల రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ఆగస్టు 29న మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్,యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సత్పది నర్సయ్య,తుంగూరి గోపాల్,రాథోడ్ సురేష్, పాండు రంగ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి మండలంలో రూ.2.25 కోట్లతో నూతన తహసీల్దార్ కార్యాలయ

# భవనానికి స్థల పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13:** కన్నెపల్లి మండల కేంద్రంలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయ భవనానికి అవసరమైన స్థలాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ తహసీల్దార్ రామచందర్ మాజీ ఎంపీపీ సృజన నర్సింగరావు ఏసిపి కిరణ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు సౌకర్యవంతమైన, ఆధునిక వసతులతో కూడిన తహసీల్దార్ కార్యాలయ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. భవన నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని



అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త ఆగస్టు 13 నుంచి కొత్త పథకం ప్రారంభం

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13:** మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీర్చిదిద్దడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 'ఆత్మ నిర్భర్ మహిళ' కార్యక్రమం ద్వారా అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 1,19,000 ఆటోమేటిక్ కుట్టుమిషన్లను ఆగస్టు 13 నుండి అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో నియోజకవర్గానికి 1,000 మంది చొప్పున లబ్ధిదారులకు కుట్టుమిషన్లు అందించేలా ప్రతిపాదన రూపొందించబడింది.కుట్టుమిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందుతూ తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కలగనుంది. మహిళా సంఘాలను కేవలం పొదుపు, రుణాలకే పరిమితం చేయకుండా సూక్ష్మ పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్, స్వయం ఉపాధి వంటి రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ఈ పథకం ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ భుత్వంమహిళల ఆర్థిక సాధికారతే కుటుంబ బలోపేతానికి.. మహిళల స్వావలంబనే తెలంగాణ ప్రగతికి బాట అన్నారు



# ఈ నెల 17 నుండి పాఠశాలల తనిఖీలు

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13:** ఈ నెల 17వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాఠశాలల తనిఖీ బృందాల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తనిఖీ బృంద సభ్యులు పాఠశాలలను సందర్శించి, అన్ని విద్యా సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. బోధన--అభ్యసన ప్రక్రియ, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, పాఠ్య ప్రణాళికలు, బోధనా పద్ధతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పాఠశాల సందర్శన సమయంలో గుర్తించిన లోపాలు, అంతరాలను అకడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. లోపాలు, అంతరాలను అధిగమించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందించి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని తెలిపారు.ప్రతి తనిఖీ బృంద సభ్యుడు బాధ్యతాయుతంగా



వ్యవహరిస్తూ, పాఠశాలలకు సహాయక దృక్పథంతో అకడమిక్ మార్గదర్శకత్వం అందించాలని, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే తనిఖీల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ ఎం. భరత్ కుమార్, జిల్లా జెండర్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి, రూమ్ టు రీడ్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ మధు, తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,పై వ్యక్తిగత విమర్శలు తగవు

### నువ్వు ఖమ్మం రెడ్డి వి అయితే మేం కరీంనగర్ కౌశిక్ రెడ్డి, మనుషులం..

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్..



**జమ్మికుంట,ఆగస్టు 13:**కమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ సంయుక్తంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని తెలిపారు. అదేవిధంగా కమలాపూర్‌లో ఉప్పల్ మండలంగా ప్రకటించాలని ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, అభివృద్ధి, సాగునీరు, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు. రాజకీయ విభేదాలు ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు..

## యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార రంగంలోకి రావాలి

**జననినాదం క్యాతనపల్లి ఆగస్టు 13:**చికెన్ సెంటర్ ప్రారంభించిన యువకుడిని అభినందించిన ప్రజా జాగృతి సమితి అధ్యక్షులుయువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా తమ స్వశక్తి నైపుణ్యాలకు అనుగుణంగా స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లోకి రావాలని ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె పిలుపునిచ్చారు.స్థానికంగా సూపర్ బజార్ ఏరియా లో గురువారం ఓ చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన యువకుడిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో వ్యాపార ఆలోచనా విధానం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి కష్టపడి, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ క్రమంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు.వ్యాపారం చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందడంతో పాటు భవిష్యత్తులో మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగవచ్చని అన్నారు. యువత ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి, రుణ, శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యాపారంలో



నిజాయితీ, నాణ్యత, పరిశుభ్రత, వినియోగదారుల పట్ల మంచి ప్రవర్తన ఎంతో ముఖ్యమని అడ్వకేట్ రాజలింగు మోతె పేర్కొన్నారు. యువత ఉద్యోగాల కోసం వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జాగృతి సమితి సభ్యులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాఆసుపత్రి, పాఠశాల ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవలు, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్

### పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ఫాగింగ్, బ్లీచింగ్ చేపట్టాలి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:** ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ గురువారం ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. **పీహెచ్‌సీలో వైద్య సేవల పరిశీలన...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రిజిస్టర్లు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీహెచ్‌సీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనంపై ఆరా అడ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరు, తరగతి గదులు, బోధన ప్రక్రియను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని



ఆదేశించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి...**

అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో సమీక్షించారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెరమెరిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

### పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

### : డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యాం నాయక్

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 13:** కెరమెరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ సుజాయిత్ ఖాన్‌ను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ శాలువాతో సన్మానించారు.కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలిడీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యాంనాయక్ మాట్లాడుతూ.. మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో కీలకమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా నిలుస్తుందని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాంగ్వి సర్పంచ్ కర్వెత విమలబాయి, కెరమెరి ఉప సర్పంచ్ వాగ్మారే శ్రీకాంత్, కోవా ఇందిరా,



మారుతి పటేల్ సాజిద్ దేశముఖ్, రాథోడ్ శంకర్‌నాయక్, వడైయి శ్రీకాంత్, షేక్ రహూఫ్, షేక్ మహమ్మద్, మిలింద్ కుమార్, రాథోడ్ రవి నాయక్, గుండి బాపురావు, రాథోడ్ సక్లాల్, షేక్ హుస్సేన్, , రాథోడ్ దేవీదాస్, ప్రకాష్ జాదవ్, గోగర్ల రాజయ్య, సిడాం జగన్నాథ్, మొహాలీ బాపురావు, కర్వెత విమలబాయి, కోట్రంగే తిరుపతి, మొహర్లే బాపురావ్ , , రాథోడ్ సుదర్శన్, పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధనలు

పొన్నారం సర్పంచ్ పెంచాల మధు..

జననినాదం క్యాతనపల్లి ఆగస్ట్13:ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్య బోధన అందుబాటులో ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆదరించాలని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు తెలిపారు. గురువారం పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూలను పంపిణీ చేసి మాట్లాడారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిలో బాగంగానే విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్లను అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలతో మండలం లోనే పొన్నారం పాఠశాలను ఆదర్శంగా నిలుపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఫిల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంచాల రాజలింగు,విఓ అద్యక్షురాలు గోగు సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. వెంకటాపూర్ లో...వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన బూట్లను గ్రామ సర్పంచ్ సేగ్గం వెంకటేష్ విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460